నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 28 ఏప్రిల్ 2024 13 పేజీలు



## ట్రైలర్‌ను చూసే భయపడుతున్న
# బీఆర్ఎస్ నాయకులు

సూర్య ముత్తారం

- మూడు నెలలకే 35 ఎంఎం సినిమానే చూపించాము..
- 70 ఎం ఎం సినిమా చూపిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేవు..
- అభివృద్ధిలో మంథని నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం కల్పిస్తాం..
- ఓడేడు మానేరు బ్రిడ్జి చిన్న గాలికే కొట్టుకుపోయింది
- ఓడేడు బ్రిడ్జి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



2 లో



## ఆరు గ్యారంటీలను అమలు చేసినట్లు నిరుపిస్తే
# పోటి నుండి తప్పుకుంటా

- కాంగ్రెస్ నేతలరా... ఎందుకీ డ్రామాలు...
- డేట్, టైం, వేదిక మీరే నిర్ణయించండి...
- నిరూపించకపోతే కాంగ్రెస్ అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?
- బీఆర్ఎస్ ను బొందపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నరు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు.. అయినా వాటిని అమలు చేసినట్లు పచ్చి అబద్దాలాడుతున్నరు. నేను మీకు సవాల్ చేస్తున్నా. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే నేను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమే. నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 (మిగతా 2లో)



## రేవంత్ రెడ్డి మాటల్లో
# ఓటమి భయం కనపడుతోంది

- ఎన్నికల్లో ఓడిపోతే ఆయన్ని దింపేస్తారన్న భయం వెంటాడుతోంది
- అయితే తిట్టు లేదంటే ఒట్టు ఇదే రేవంత్ సీఎం అయ్యాక చేస్తున్న పని
- బండి సంజయ్ దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నాడు
- మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రేవంత్ రెడ్డి మాటల్లో ఓటమి భయం కనపడుతోంది...ఎన్నికల్లో ఓడిపోతే ఆయన్ని దింపేస్తారన్న భయం వెంటాడుతోందని మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ప్రచారంలో భాగంగా కరీంనగర్ లో మాట్లాడుతూ అయితే తిట్టు లేదంటే ఒట్టు ఇదే రేవంత్ సీఎం అయ్యాక చేస్తున్న పని అని అన్నారు.ఆరు గ్యారెంటీ ల గురించి ,పాలన గురించి రేవంత్ మాట్లాడటం లేదు.బీజేపీ తో కుమ్మక్కై దొంగే దొంగ అన్నట్టుగా రేవంత్ (మిగతా 2లో)



## లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన
# గంగాధర ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్

- అతనితోపాటు ఆఫీస్ సబార్డినేట్ కూడా
- ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి

2 లో



## స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా ఇచ్చేందుకు
# హరీష్ రావు సిద్ధం...రేవంత్ రెడ్డి సిద్ధమా చెప్పండి

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బ్రోకర్, జోకర్, తాగుబోతు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం ఆగస్టు 15 తేదీలోపు 6 గ్యారంటీలు అమలు చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఏ పద్ధతిలో రాజీనామా చేయడానికి అయినా సిద్ధంగా (మిగతా 2లో)



# ట్రైలర్‌ను చూసే భయపడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**సూర్య ముత్తారం**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అవుతున్న అభివృద్ధి ట్రైలర్ చూసి భయ పడు తున్న బీఆర్ఎస్ నాయకులు. అభివృ ద్ధిలో మూడు నెలల్లో 35 ఎం ఎం సినిమా నే చూపించాం 70 ఎం ఎం సినిమా చూపిస్తా మని తెలిపారు. ముత్తారం మండలంలోని ఓడేడు మానే రు బ్రిడ్జి పై గాలికి కూలిన గ్రిడర్లు పరిశీలించేందుకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ముత్తారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ నుండి ఖమ్మం పల్లి రోడ్డుకు ముప్పై కోట్లు, మూడు కోట్లతో మండలంలోని నిధులు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. అదేవిధంగా ఆరు గ్యారంటీలకు నిదర్శనం ఉచిత బస్సు, సబ్సిడీపై గ్యాస్ కనబడతలేవా అన్నారు. కొంత మంది దద్దమ్మలు అభివృద్ధి ఏది అంటు న్నారు. బగుళ్ల రోడ్డు, మండలంలో సిసి రోడ్లు, ఆరు గ్యారంటీలలో మూడు గ్యారెంటీలు అమలు చేసింది నిజం కాదా అని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఎంపీ అభ్యర్థి గడ్డం వంశిని గెలిపించాలని అన్నారు. అభివృద్ధి, అభివృద్ధి అంటున్నారు మంథని అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అని శ్రీధర్ బాబు అన్నారు. మేడి గడ్డ బ్యారేజీ మీద కాంగ్రెస్ పార్టీ వాళ్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మేము లక్ష



మంది తోటి పోయి మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర ఏం అన్యాయం జరిగిందో చూపిస్తామని టిఆర్ఎస్ పార్టీ వాళ్లు అంటున్నారు. ఇప్పుడు మేము 10 లక్షల మందిని పంపిస్తాం మీరు ఆ బ్యారేజ్ ని పూర్తి చేసి పెట్టండి అని శ్రీధర్ బాబు అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ అలా ఉంటే ఓడేడు మానేరు బ్రిడ్జి చిన్న గాలికి కొట్టుకుపోయిందని అన్నారు. కేసీఆర్ నీకు దమ్ముంటే ముత్తారం మండలం వచ్చి చూడు మీరు చేసిన అవినీతి ఎలా ఉందో నీకే తెలుస్తది అన్నారు. అనంతరం ఓడేడు మానే రు బ్రిడ్జిని పరిశీలించి బాధ్యులపై కట్టిన చర్యలు తీసుకుంటామన్నారు.

**ఆశీర్వదించి ఆదరించండి**

**- పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ**

ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి, మాట్లాడుతూ ఆశీర్వదించి ఆదరించండి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో శ్రీధర్ బాబు గారిని భారీ మెజార్టీ తో, ఎలా గెలిపించారో నన్ను కూడా ఆశీర్వదించి గెలిపిం చండి మీ ఇంట్లో చిన్న కొడుకు లాగా మీకు అన్ని విధాలుగా పని చేస్తానని ఎంపీ అభ్యర్థి వంశి అన్నారు. నిరుద్యోగుల సమస్యలను నా సమస్య లాగా తీసుకొని నిరుద్యోగ యువతకు ఎల్లవేళలా నా వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మా తాత వెంకటస్వామి, మా తండ్రి వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎన్నో కార్యక్రమాలు చేశారని నేను కూడా మా తాత బాటలోనే ఎన్నో కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. అదే విధంగా నిరుద్యోగ యువత కోసం ఫ్యాక్టరీ ఏర్పా టు చేసి, ఐదు వందల మంది యువతకి ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, బక్కరావు, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు తొట్ల తిరుపతి యాదవ్, అడవి శ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, బియ్యని శివకుమార్, ముస్కుల సురేందర్ రెడ్డి, శశిభూషణ్ కాచే పాల్గొన్నారు.

## స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా ఇచ్చేందుకు

# హరీష్ రావు సిద్ధం...రేవంత్ రెడ్డి సిద్ధమా చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారని, హామీలు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేయించ డానికి సిద్ధమా అని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. శనివారం కరీంనగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి కాగానే అహంకారం పెరిగిందని, మంత్రి హోదాలో కాకుండా మూరు?డిలా మాట్లాడు తున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సబ్జెక్టు లేని సన్నాసి ఎవరన్నా ఉన్నారంటే అది కోమట "రెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక జోకర్ బ్రోకర్ తాగుబోతు అని అన్నారు. హౌలా పనులు హవాలా దందాలకు కేరఫ్ అడ్రస్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నా రు. ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన మాటను తప్పారని మరోసారి ఆగస్టు 15 లోపు చేస్తామని చెప్పడంతో ప్రజల తరపున హరీష్ రావు నిలబడి ఆగస్టు 15లోగా గ్యారెం టీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధమని అమర వీరుల స్తూపం వద్ద రాజీనామా లేక ఇచ్చారని అమలు చేయకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా చేయడానికి సిద్ధమా అని సవాల్ విసరడంలో తప్పేమిటని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నిజంగా ఆరు గ్యారం టీలు అమలు చేసే సత్తా ఉంటే సవాళ్లు ఎందుకు స్వీకరించలేదో చెప్పాలన్నారు. రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, రైతుబంధు పేరిట ముఖ్యమంత్రి మోసం చేశారని, మిగిలిన గ్యారెంటీ ల విషయంలో కూడా ఆడపడుచు లతోపాటు నిరుద్యోగులను తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన వద్ద 22 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని కెసిఆర్ తో మాట్లాడితే తానే ముఖ్యమంత్రి అవుతానని ఒక వ్యక్తితో స్వయంగా తనకే రాయబారం పంపారని అన్నారు. అయినప్పటికీ ఆయన మాటలను పట్టించుకోలేదని ఆయన పూటకో మాట మాట్లాడతారని తెలిసి ఆ మాటను పరిగణలోకి తీసుకోలేదు అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని ఆయనను ఆసుపత్రిలో చూపించాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడితేనే మిగిలిన గ్యారంటీలు అమలు అవుతాయి అన్నారు. హరీష్ రావు ను చూసి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనిచేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ నాయకులంతా పార్టీతోపాటు ప్రజలకు ముమ్మాటికి పని మనుషులమేనని ఆయన అన్నారు. మరి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓనరా చెప్పాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా ఉండి కెసిఆర్ అమలు చేసిన రోడ్లను రద్దు చేస్తూ రావడమేనా అభివృద్ధి అంటే అని ఆయన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు , చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కే డి సి సి వైస్ చైర్మన్ పింగిల్ రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ mpp రాణి-సురేందర్ రెడ్డి PACS కొండల్ రెడ్డి BRS నాయకులు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి మాటల్లో ఓటమి భయం కనపడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తున్నాడు.బలహీనమైన అభ్యర్థిని పెడుతూ పరస్పరం సహకరించుకున్నారని అన్నారు.రేవంత్ కి అయితే అతి తెలివి ,లేదంటే మతి మార్పు...రిజర్వేషన్ లు పెంచమని మేము అంటే రిజర్వేషన్ లు తీసేసుందుకు బిజెపి కి సపోర్ట్ చేస్తున్నామని అబద్దాలు మాట్లాడుతు న్నాడు అని అన్నారు. కేసీఆర్ లాంటి నాయకుడు ఉండగా హిందూ ముస్లిం ల ఆస్తులకి ఇబ్బం దులు ఉండవు. రేవంత్ వచ్చాక ధరల పై అదుపు లేకుండా పోయింది.పప్పు ,నూనె ధరలు ,సిమెంట్ ధరలు ఇలా అన్ని రంగాల్లో ధరలు పెరిగిపోయాయి అటు కేంద్రం లో బీజేపీ అలానే ఉంది ,ఇటు రాష్ట్రం లో కాంగ్రెస్ లోనూ అలానే ఉందని అన్నారు.బీసీ లపై ప్రేమ ఉన్నట్టు రేవంత్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది...బీసీ లకి అత్యధిక టికెట్ లు ఇచ్చిన బిఆర్ఎస్.. బీసీ లకి అన్యాయం చేస్తోంది రేవంత్ రెడ్డి అని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ లోనూ బీజేపీ కి రేవంత్ సపోర్ట్ చేస్తున్నాడు.డమ్మీ అభ్యర్థిని పెట్టి బిజెపి గెలవాలన్న రేవంత్ ఆలోచన కరీంనగర్ ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. బండి సంజయ్ GHMC ఎన్నికల్లో చెప్పిన మాటలు ఆయన అజ్ఞానం బయటపెట్టాయి.బండి సంజయ్ గెలిచాక కనీసం బీజేపీ కార్యకర్తలని పట్టించుకోలేదు.కరీంనగర్ ప్రజలకి కూడా ఏమీ చేయని వ్యక్తి బండి సంజయ్ అని అన్నారు.



రేవంత్ రెడ్డి ఓ ఫైటర్ అంటూ కితాబ్ ఇచ్చింది బండి సంజయ్...రేవంత్ బండి సంజయ్ ని పొగుడుతారు ,బండి రేవంత్ ని పొగిడారు... బీజేపీ కాంగ్రెస్ దోస్తీకి ఇదే కదా నిదర్శనం అని అన్నారు.

**మల్కాజ్ గిరి లో మల్లారెడ్డి కామెంట్స్ పై స్పందించిన హరీష్ రావు**

మల్లారెడ్డి కామెంట్స్ పై ఖచ్చితంగా పరిశీలన ఉంటుంది. ఆయన సందర్భోచితంగా మాట్లాడారనే అనుకుంటున్నాం ..పరిశీలన తరువాత చర్యలుంటాయని అన్నారు. బడే బాయి అంటూ రేవంత్ రెడ్డి మోడీనిపొగిడితే ఎందుకు చర్యలు తీసుకోలేదు..బండి సంజయ్ రేవంత్ రెడ్డి ని పొగిడితే ఎందుకు చర్యలు తీసుకోలేదు ఎందుకు అని ప్రశ్నించారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా?”అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు తన సవాల్ ను స్వీకరించి డేట్, టైం, వేదిక నిర్ణయిస్తే.. వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. శనివారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సోదరుడు కోడూరు మహేందర్ గౌడ్ తోపాటు తెలంగాణ ఉద్యమకారులు కుమార్ తదితరులు తమ అనుచరులతో కలిసి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయా నేతలతోపాటు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్ లతో కలిసి మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్న మాజీ ఎమ్మెల్యే సోదరుడు, కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కోడూరు మహేందర్ గౌడ్, మెతుకు భాస్కర్, చామనపల్లి సురేందర్ సహా పలువురు పర్టీలో చేరడం సంతోషంగా ఉంది. వారంద రికీ బీజేపీ పక్షాన సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం అని అన్నారు. దేశంలోని అన్ని మతాలు, వర్గాలను సమానంగా చూడాలన్నదే బీజేపీ విధానం. కానీ బీజేపీ ఏది మాట్లాడినా మతతత్వమని ముద్రవేసే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇతర మతస్తుల ముందు హిందూ మతాన్ని హేళన చేసేలా మాట్లాడటం సిగ్గు చేటు. ఓట్ల కోసం సనాతన ధర్మాన్ని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కించపరుస్తారా? అసలు వీళ్లు హిందువులేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పొలిటికల్ డ్రామాలాడుతున్నరు.. ఒకాయన పంద్రాగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తానని అంటుంటే... ఇంకోకాయన సాధ్యం కాదు... రాజీనామా చేస్తానని మీడియాలో బ్రేకింగుల కోసం ఇద్దరూ కలిసి డ్రామాలాడుతూ 6 గ్యారంటీలపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు యత్నిస్తున్నరని అన్నారు. వాళ్లిద్దరికీ నేను సవాల్ చేస్తున్నా... అసెంబ్లీ ఎన్నికల్లో వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత అని మోసం చేశారు.. ఇప్పుడేమో 6 గ్యారంటీలను అమలు చేశామని అబద్ధాలాడుతున్నరని అన్నారు. మీరు 1. మహిళలకు తులం బంగారం, స్కూటీతోపాటు నెలనెలా రూ.2500 బ్యాంకులో జమ చేసినట్లు, 2. ఆసరా పెన్షన్లను రూ. 4వేలు ఇస్తున్నట్లు 3. ఇల్లులేనోళ్లకు జాగా, రూ.5 లక్షలిస్తున్నట్లు, 4.రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇచ్చినట్లు 5. రుజువు చేస్తే నేను పోటీ నుండి తప్పుకునేందుకు నేను సిద్ధం. మీరు నిరూపించకుంటే 17 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?... ఈ సవాల్ కు స్వీకరించే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా? అభ్యర్థుల ఉప సంహరణకు ఎల్లుండి చివరి తేదీ. ఆలోపు నిరూపిస్తే నేను పోటీ నుండి తప్పుకుంటా.. ఎన్నికల్లోపు నిరూపించినా సరే.. నేనే స్వయంగా కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తా... దమ్ముంటే నా సవాల్ కు స్పందించాలి... మీకు నిజంగా బైబిల్, ఖురాన్, భగవద్గీత మాదిరిగా మేనిఫెస్టో పవిత్రమైనదైతే... ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి అని అన్నారు. ప్రజల ముందు ఆధారాలతోసహా నిరూపించాలి. డేట్, టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి. అమర వీరుల స్థూపం వద్దకైనా వస్తా... సర్దార్ పటేల్ విగ్రహం వద్దకైనా..భాగ్యనగర్ అమ్మవారి ఆలయం వద్దకైనా సరే... ఎక్కడికైనా వచ్చేందుకు నేను సిద్ధమని అన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన గంగాధర ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ తో పాటు ఆఫీస్ సబార్డినేట్ ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వెంకంపేట గ్రామానికి చెందిన కొక్కుల అజయ్ కుమార్ అనే వ్యక్తి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 131లో 486.42 చదరపు గజాల భూమిని తన తండ్రి కొక్కుల రాజేశం నుండి గిఫ్ట్ డీడ్ చేయించుకోవడానికి గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చాడు. గంగాధరకు చెందిన తన మిత్రుడు ఆకుల అంజయ్య ద్వారా ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ శివారం సురేష్ బాబును సంప్రదించారు. గిఫ్ట్ డీడ్ చేయడానికి ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ 10 వేల రూపాయలు డిమాండ్ చేయడంతో ఆకుల అంజయ్య ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. కాగా శనివారం సబ్ రిజిస్ట్రార్ సూచనల మేరకు 10 వేల రూపాయలను కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగి ఆఫీస్ సబార్డినేట్ గా పని చేస్తున్న కొత్త కొండ శ్రీధర్‌కు ఇచ్చాడు. దీంతో ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ సురేష్ బాబు, ఆఫీస్ సబార్డినేట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి కొత్తకొండ శ్రీధర్‌పై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.

# 42వ డివిజన్ పరిధిలో బీఆరస్ పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



42వ డివిజన్ పరిధిలోని వావిలాలపల్లిలో బీఆరస్ పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డివిజన్ లోని పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరుగుతుంది అని కార్పొరేటర్ వనజ అశోక్ రావు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2001 సంవత్సరం లో స్థాపించిన ఈ టీఆర్ఎస్ పార్టీ ఈ 23 ఏండ్లుగా ఎన్నో పోరాటాలు ప్రజా ఉద్యమాలు చేస్తు ప్రజల గొంతుగా మారి 2014 సంవత్సరం లో పార్టీ అద్భుత విజయం సాధించిన తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ దేశం లో నెంబర్ 1 రాష్ట్రంగా నిలిచింది. అలాగే 2018 సంవత్సరం లో కూడా మళ్ళీ అద్భుత విజయం సాధించిన తర్వాత ఇంకా మరి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరే విధంగా పరిపాలన అందించిన ఘనత పార్టీ అధినేత కేసీఆర్ కే దక్కుతుంది అని కార్పొరేటర్ వనజ అశోక్ రావు అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం 2023 లో జరిగిన ఎన్నికలలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజులలో 6 గ్యారెంటీస్ అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయ్యారు అని ఆ ఎన్నికలలో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయడం లేదు అని రానున్న రోజులలో పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు టీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున ఉద్యమాలు చేస్తు ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడలు వంచి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే విధంగా పోరాటం చేస్తామని 42వ డివిజన్ కార్పొరేటర్ వనజ అశోక్ రావు అన్నారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో 42వ డివిజన బీఆరస్ పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్ రావు, మహిళా నాయకురాలు గంటల రేణుక, బడికెల కిరణ్, డీ రవీందర్ రావు, కుమ్మరి సుధాకర్,కుమ్మరి ప్రభాకర్, మైసని మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మే 2న హుజురాబాద్ లో బిజెవైఎం సమ్మేళనం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



మే 2వ తేదీన హుజురాబాద్ పట్టణంలో బిజెవైఎం ఆధ్వర్యంలో యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు భారీ సంఖ్యలో యువకులు హాజరై విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ బిజెవైఎం ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ లో బిజెపి బలంగా ఉందని, ముఖ్యంగా యూత్ యావత్తు బిజెపి మోడీ ప్రభుత్వం, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ వైపే ఉన్నారని అన్నారు. ప్రధానంగా నూతన ఓటర్లందరూ బిజెపి ప్రభుత్వానికి, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కి జరగబోయే ఎన్నికల్లో అండగా నిలవనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు దురిషెట్టి సంపత్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నికేష్, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాముల కుమార్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు రామరాజు, చైతన్య రెడ్డి, ప్రశాంత్, సాయిరామ్, రాంబాబు, సాయికృష్ణ, దేవగౌడ్, చిరంజీవి, రమేష్, అశోక్, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి సిరిసిల్ల నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా సమావేశం అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ సాగర్ గౌడ్,వేణుగోపాల్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ గర్రెపల్లి ప్రభాకర్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్ నాయక్ హాజరయ్యారు. ఈ సమావేశానికి సిరిసిల్ల సోషల్ మీడియా కన్వీనర్ సిరిమల్లె మల్లేశం,అన్ని మండలాల సోషల్ మీడియా కన్వీనర్లు కో కన్వీనర్లు సోషల్ మీడియా వాలంటీర్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న రామిళ్ళ శేఖర్-శ్రీలత నూతన వధూవరులను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, రామచంద్ర రావు, మంథని మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, అడ్డూరు ప్రవీణ్, పొట్ల శ్రీనివాస్, కాజీపేట ఓదెలు, రామిండ్ల రాజేందర్, అడ్డూరి నవీన్, వీర్ల పవన్, తాండ్ర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి వినోద్ కుమార్, కౌశిక్ రెడ్డిల పరామర్శ

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల అమెరికా లోని హరిజోనా రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముక్క సాయి వినేష్ కుటుంబాన్ని శనివారం హుజురాబాద్ పట్టణంలో కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి తాత డాక్టర్ కృష్ణమూర్తి, తల్లిదండ్రులు డాక్టర్ నవీన్, డాక్టర్ స్వాతి లకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**సూర్య చిగురు మామిడి**



చిగురుమమిడి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశం శనివారం ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలు కంకణ బద్దలై పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు, కష్టపడి పనిచేసే కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు, అన్ని వర్గాల వారు తీవ్ర వ్యతిరేకత కనబడుస్తున్నారని తెలిపారు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను గడపగడపకు తీసుకువెళ్లి పార్టీ గెలుపులకు కృషి చేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు ,విద్యార్థి విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

**- ఐటి మంత్రి శ్రీధర్ బాబు, గడ్డం వంశి**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి. కళ్యాణపు రాజమల్లు కుమారుడు లక్ష్మీనారాయణ గుండెపోటుతో మరణించగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు చొప్పరి సదానందం, నాగినేని జగన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, తాటిపాముల వకుళారాణి శంకర్, బుచ్చం రావు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ నాయకుడు కోల ప్రశాంత్ ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ నాయకుడు కోల ప్రశాంత్ శనివారం రోజు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోల ప్రశాంత్‌కు రేవంత్ రెడ్డిగారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## జాన్సన్ కోరలో ఘనంగా గ్రాడ్యువేషన్ డే వేడుకలు- స్నాతకోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని జాన్సన్ కోరా పాఠశాలలో ఈ శనివారం. గ్రాడ్యువేషన్ వేడుకలు నిర్వహించారు. దీనితో పాటు 2023-24 పరీక్షల్లో వివిధ రకాల ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోగ్రెస్ డేని నిర్వహించారు. మందుగా పాఠశాల చైర్మన్ మహపాల్ రెడ్డి, డైరెక్టర్లు వీరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంబించాది. ఈ సందర్ణం ఫస్ట్, సెకండ్ ర్యాంకలు సాధించిన విద్యార్థులకు మొమెంటోలు, మెడల్స్ ప్రధానం చేశారు. ఐ.ఐ.టి, సైన్స్ ఫెయిర్, మ్యాథమెటిక్స్ ఫెయిర్ లో గెలుపొందున విద్యార్థులకు ఒలంపియాడ్ అత్యధికి హజరు అయిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. నేషనల్ , స్పేట్ లెవడ గేమ్సో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో సంహోచలం హారిక్రిష్ణ గారు మాట్లాడుతూ. 1సీ ప్రైమరీ విద్యార్థుల నుద్దేశించి చిన్నారులు కందర్ గార్డెన్ నుండి ఇ-ఛాప్స్ కి ప్రవేశించి నందుకు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమానికి విచ్చేసిని తల్లిదండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు.

## నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ,కార్యదర్శుల నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ 5 వ డివిజన్ అధ్యక్షులుగా సిరాజ్, 6 డివిజన్ అధ్యక్షులుగా ఆరిఫ్ ఖాన్, 29 వ డివిజన్ అధ్యక్షులుగా మతిన్ హుస్సేన్,40 వ డివిజన్ అధ్యక్షులుగా తన్వీర్ హుస్సేన్,నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఆసిఫ్, కార్యదర్శిగా సలీం హుస్సేన్ లను నియమిస్తూ నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు హైమద్ అలీ ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

## కాంగ్రెస్ వివిధ డివిజన్ల నాయకుల సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు ఆరెపల్లి మోహన్ అధ్యక్షతన 10, 11, 12, 13, 35, 59, డివిజన్లకు సంబంధించి కార్పొరేటర్‌గా పోటీ చేసిన, డివిజన్ ఇన్చార్జిలు, డివిజన్ కు సంబంధించిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ దివంగత మాజీ శాసనసభ్యులు అయినా జగపతిరావు కుమారుడైన వెలి చాలా రాజేందర్ రావుని కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. 29 వ తేదీన కరీంనగర్లో జరిగే కార్నర్ మీటింగును విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

## అపర భద్రాద్రిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**సూర్య, ఇల్లందుకుంట**



అపర అయోధ్య - అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 15 నుండి 27 వరకు అంగరంగ వైభవంగా జరిగిన బ్రహ్మోత్సవాలు చివరి రోజు సప్తవర్ణాలు, స్వామి వారి ఏకాంత సేవతో ముగిసాయి. ఇందులో భాగంగా స్వామివారికి శనివారం రాత్రి 7 గంటలకు సప్తవర్ణాలు కార్యక్రమంలో భాజా భజంత్రీలు, మేళ తాళాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు, వంశీధరాచార్యులు వేద మంత్రోచ్చారణలతో పల్లకిలో గుడి చుట్టూ ఏడు చుట్లు తిప్పి ఏడు రకాల సంగీత పాటలు వినిపించి, అద్దాల మేడలో స్వామివారిని ఏకాంత సేవ గావించారు. ఏకాంత సేవలో భాగంగా స్వామివారికి జోల పాట పాడి పడుకోబెట్టడంతో బ్రహ్మోత్సవాల కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, జూనియర్ అసిస్టెంట్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీ

## - తెలంగాణ పదం తొలగించిన తర్వాతే బీ ఆర్ ఎస్ ను ప్రజలు మర్చిపోయారు - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శ

**సూర్య మేడిపల్లి/బీమారం**

రానున్న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ నియోజక వర్గం లోని మేడిపల్లి, బీమారం రెండు మండలాల్లో శనివారం రోజు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు కు మద్దతుగా మేడిపల్లి,బీమారం మండలాల లో భారీ ర్యాలీతో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మే13న జరిగే ఎన్నికలలో వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించి ఢిల్లీకి పంపిద్దాం అని అన్నారు.గత పది సంవత్స రాలుగా బీ జె పీ పార్టీ పాలనలో మధ్యతరగతి ప్రజలు బ్రతకటం చాల కష్టంగా మారింది. యువతకు2కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అన్నారు.గతంలో70రూపాయలు ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలను100రూపాయలకు పైగా పెంచారు, 500రూపాయల సిలెండర్ 1200 రూపాయలు చేసిన ఘనత బీజేపీ పార్టీ కే దక్కిందని అన్నారు.మోడీ నల్లధనం తెచ్చి జన్ ధన్ ఖాతాలో వేస్తానని చెప్పి రైతులకు నల్ల చట్టాలు తెచ్చి రైతులను నిలువునా ముంచారు అని అన్నారు.బీ జె పీ వాళ్ళు ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్నారని,వారిని ప్రశ్నించే వారు జైలులో ఉండాలనే నినాదంతో



ముందుకు పోతున్నారని విమర్శించారు.శ్రీరాముడు అందరి వాడని మన తాత ముత్తాతల నుండి మనం శ్రీరామున్ని మొక్కుతున్నాం.నేడు బీ జె పీ వాళ్ళు వచ్చి దేవుని పేరుతో రాజకీయం చేస్తూ ఓట్లు అడుగుతున్నారని అన్నారు.దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలి కాని దేవుని పేరుతో రాజకీయం ఏంటని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రచారంలో అక్షింతలు వచ్చాయా అని అడుగుతు న్నాడు అస లు మనం అక్షింతలను కళ్యాణం తర్వాత గానీ, గుడి ప్రతిష్టాపన తర్వాత దేవుని పాదాల నుండి మనం అక్షింతలను తీసు కొంటాం కానీ బీ జె పీ వాళ్ళు అక్షింతలు పేరుతో కూడా రాజకీయం చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు.దేవుని పేరుతో రాజకీయం చేసే బండి నీ ఓడించి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎంపి గా పనిచేసిన పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కు పాస్ పోర్ట్ కార్యాలయం, తిరుపతికి వెళ్ళే ప్రయాణికుల కోసం రైలు, అనేకమైన కార్యక్రమాలు చేశారని, గత 5ఏళ్లలో బండి సంజయ్ ఎం చేశారని ప్రశ్నించారు. గతంలో బండి సంజయ్ పొన్నం ప్రభాకర్ తల్లిని కూడా అవమానించేలా మాట్లాడాడు అని అన్నారు. ఇప్పటికే బీ అర్ ఎస్ పార్టీ పని అయిపోయి ందని ,తెలంగాణ పదం వారి పార్టీనుంచి తీసివేసినప్పుడే తెలంగాణ ప్రజల పేగు బంధం తెగిపోయింది అన్నారు. మీ ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. మీ కష్ట సుఖాలలో పాలుపం చుకునే వారు కావాలో, ఎన్నికలప్పుడు వచ్చి ఓట్లు అడిగే వారు కావాలో మీరే నిర్ణయించుకొని మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి రాజేందర్ రావు మాట్లాడుతూ మా తండ్రి జగపతి రావు కు మీ మండలాలతో మంచి సంభంధాలు ఉన్న విషయాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి,బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య ధర్మపురి**

బిఆర్ఎస్ పార్టీ 24 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక నంది కూడలిలో నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు మొగిలి శేఖర్, ఆకుల రాజేష్, నాయకులు సంగి శేఖర్, ఒడ్నాల మల్లేశం, చిలువేరి శ్యామ్, అనంతుల లక్ష్మణ్, రవి, గడ్డం బాలరాజ్, అలీం, విజయ్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న రెండిళ్లలో చోరీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ఆదర్శ నగర్ లో తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసు లు క్లూస్ టీం , డాగ్ స్కాడ్ తో ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు వివరాలు సేకరించారు. శేఖర్ రెడ్డి అనే ఇంటి యజమాని బీరువా తాళాలు పగుల కొట్టి ఒక ఇంట్లో రూ 50000 నగదు ను దుండగులు అపహరించినట్టు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## పెద్దాపూర్ మల్లన్నకు అడ్లూరి మొక్కులు..

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మల్లన్న స్వామి దేవాలయాన్ని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం దర్శించుకు న్నారు. గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విజయ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జె ఎన్ వెంకట్ చెన్నమనేని శ్రీనివాసరావు, నేరెళ్ల దేవేందర్ తదితరులు ఉన్నారు

## ముఖ్యమంత్రి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ జువ్వాడి నరసింగరావు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో వచ్చే నెల 1న జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ వేదికను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు ప్రభుత్వవిప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు లతో కలిసి పరిశీలించారు .పట్టణంలోని ప్రభుత్వ పశు వైద్య కళాశాల సమీపంలోని జాతీయ రహదారి పక్కన సభా వేదిక ఏర్పాటు చేయనున్నట్లు జువాడి నరసింగ రావు విలేకరులకు తెలిపారు. మే 1న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉదయం 11 గంటలకు ఉంటుందని నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల నాయకులు పట్టణ నాయకులు కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మైనారిటీ సెల్ నాయకులు ఎస్ సి సెల్ నాయకులు తదితరులు ఉన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్

**సూర్య కొడిమ్యాల**



క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగిత్యా ల జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. శనివా రం కొడిమ్యాల పంచా యతీ ఆవరణలో క్షయ వ్యాధి నిర్ధా రణ వైద్య శిబిరం నిర్వహించారు.. క్షయ లక్షణాలు గల పలువురి తెమడ సేకరించి పరీక్షల నిమిత్తం జగిత్యాల కేంద్రానికి పంపించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరువు తగ్గడం, జ్వరం, ఆకలి లేకపో వడం, రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వెంటనే పరీక్షలకు చేయించు కోవాలని సూచించారు. క్షయ వ్యాధి నిర్ధారణ చికిత్స పూర్తిగా ఉచితంగా లభిస్తుందని షే వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా పోషణ భత్యం కింద రూ. 500, పోషకాహారం కోసం దాతలచే పోషణ కిట్లను అందజేస్తున్నామని అన్నారు.. క్షయ లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. మండల వైద్యాధికారి పరమేశ్వరి, సిహెచ్ వో రాజశేఖర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు వెంకటనర్సమ్మ, వైద్య సిబ్బంది కే రాజేశ్వరి, రమాదేవి, లచ్చయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచార రథాల ప్రారంభం

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించే ప్రచార రథాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస్ రావు సారధ్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాలను ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జంగిలి వెంకటి, కాటిపల్లి శ్రీనివాసరెడ్డి, కొమిరెడ్డి లింగారెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ ,కౌన్సిలర్లు ఎంబరి నాగభూషణం, మోర్తా లక్ష్మీనారాయణ, ఎలిశెట్టి భూమ్ రెడ్డి,నాయకులు ఎంబెరి సత్యనారాయణ, పుప్పాల ప్రభాకర్ ,కరుణాకర్ ,హమీద్, శోగ్రాభి ,అక్బర్ ,శివ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి



### - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల**

నిరంతరం ప్రజాసేవలో ఉండే తాటిపర్తి జీవన్ రెడ్డిని నిజామాబాద్ ఎంపీగా గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల పట్టణంలోని ఇందిర భవన్ లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్త లు అందరు కలిసికట్టుగా ఉండి పనిచేయాలని కోరారు. నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డిని భారీ మెజారి టీతో గెలిపించాలని లక్ష్మణ్ కుమార్ కోరారు. సమావేశంలో జగిత్యాల మున్సి పల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, పిప్పరి అనిత, బండ శంకర్, మన్సూర్, గుంటి జగదీశ్వర్, మహంకాళి రాజన్న, ప్రభాకర్ రెడ్డి, రమేష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి

**సూర్య -కోరుట్ల**



పట్టణంలో విలీన గ్రామమైన ఏ కిన్నూర్ గ్రామంలో శని గారపు చిన్న రాజం (60) అనే వ్యక్తి చింతపండు కోయడానికి చెట్టు ఎక్కి చింతపండుకోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టు పై నుండి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలై చిన్న రాజం అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నాడు.


సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 28 ఏప్రిల్ 2024


# పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్ ను గెలిపించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

నిరాడంబరుడు, నిస్వార్ధ సేవాపరుడుయైన బీ.ఆర్ ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్ధియైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కమాన్‌పూర్ మండల బీఆర్‌ఎస్ పార్లమెం ట్ ప్రచార కమిటీ సభ్యులు కోరారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో బీ. ఆర్. ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని, ప్రచారపర్వం లో ప్రజల నుండి లభిస్తున్న స్పందనే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. బీ. ఆర్. ఎస్ పార్టీ కారు లోదుగానే ఉందని ఎప్పటికీ ఖాళీ కాదని గుర్తుంచుకోవాలని ఇతర రాజకీయ పార్టీలకు సూచించారు. బీ. ఆర్. ఎస్ పార్టీ గత పదేండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ పథకాలు ఎంపీ అభ్యర్ధి కొప్పుల ఈశ్వర్ గెలుపుకు దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు కొందరు అసభ్యకర పదజాలాలతో మా



నాయకులపై అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. లేని యెడల అదే దొరనిని తాము అవాలంభించాలిసి వస్తుంద న్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ఎంతో మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఉన్నప్పటికీ ఒకే కుటుంబానికి మాత్రమే ఎంపీ టికెట్స్ దశాబ్దాల కాలంగా కేటాయిస్తూ.. కష్టపడ్డా వారిని విస్మరిస్తోందని ఏద్దేవా చేశారు. కమాన్ పూర్ మండలం లో ఈ సారీ ఎంపీ ఎన్నికల్లో తప్పనిసరిగా బీ. ఆర్. ఎస్ అభ్యర్ధి కొప్పుల ఈశ్వర్ కు మెజార్టీ లభించడం తథ్యమన్నారు. ఇంకా కమాన్ పూర్ మండలం లో బీ. ఆర్. ఎస్ పార్టీ బలంగానే ఉందని, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాయమా టలకు మోసపోయామని ప్రజలు బాధపడుతున్నా రన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీ లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు పరిచకుండా దాటవేసే దొరనిని అవలంబి స్తుంద న్నారు.ఈ విలేకరుల సమావేశం లో ఎంపిపి రాచకొండ లక్ష్మీరవి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాద్రపు మల్లేష్, మాజీ ఏ. ఎం. సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచులు తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, బీ. ఆర్. ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, బొల్లపెల్లి శంకర్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కోల్ బెల్ట్‌లో భగ భగ మంటున్న భానుడు

**-అత్యధిక ఉష్ణోగ్రత లతో సతమతం**

**-రోడ్డు మీదకు రావడానికి జంకుతున్న జనం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ప్రాంతంలో ఎండ వేడిమి తీవ్రంగా ఉంది. అసలు ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు తవ్వకాలు, ఆ పైన ఎండ వేడిమితో సింగరేణి ఉద్యోగులు, చుట్టుపక్కల ప్రజలు సతమతమవుతున్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో బొగ్గు తవ్వకాలతో వేడి శాతం ఎక్కువగా ఉంటుందంటే, దీనికి తోడు భగభగమం టున్న భానుడి ప్రతాపంతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. ప్రస్తుతం 46 డిగ్రీలకు పైగా ఎండలు ఉన్నాయి. వీటి తోడు ప్రస్తుతం 5 రోజుల తూర్పు, దక్షిణ భారత్ లోకి తీవ్ర వడగాల్పులు ముప్పు పొంచి ఉందని ఐ.ఎం.డి హెచ్చరించింది. 28-30 డిగ్రీల మధ్య తీవ్ర వడగాలులు వీచే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ఉదయం 9 గంటలకు ఎర్ర సూర్యుడు తన ప్రతాపం చూపిస్తు న్నారు. దీంతో మధ్యాహ్నం అన్ని ప్రాంతాల్లో రోడ్లు నిర్మాణుష్యంగా కానవస్తు న్నాయి. ప్రజలు ఎండవేడికి బయటకు రావడానికి జంకుతున్నారు. ఏసీలకు, కూలర్లకు, ఫ్యాన్లకు బహు గీరకి పెరిగింది. ఒక్క నిమిషం కరెంటు పోతే నే ప్రజలు తట్టుకొని పరిస్థితుల్లో లేరు. ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే ఉద్యోగులు ఎండ వేడిమి కి బిక్కి బిక్కి మని పని చేస్తున్నారు. సింగరేణి లో ఇంకా విధుల సమయం మార్చలేదు.

## వాటర్ ప్లాంట్ యజమానులు పరిశుభ్రత పాటించాలి

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మున్సిపల్ కార్యాలయంలో పెద్ద పల్లి పట్టణంలోని అన్ని వాటర్ ప్లాంట్ యజమానులతో కమిష నర్ ఆకుల వెంకటేష్ సమా వేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా వాటర్ ప్లాంట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ ప్యూరిఫైడ్ చేసిన తర్వాతే ప్రజలకు అందించాలని అన్నారు. వాటర్ క్యాన్లను శుభ్రంగా ఉంచుకోవాలని కాలం చెల్లిన వాటర్ క్యాన్లను మార్చాలని వేసవికాలంలో అధిక ధరలకు విక్రయించినట్లయితే చర్యలు తీసుకోబడతా యని మా మున్సిపల్ సిబ్బంది ద్వారా వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయడం జరుగుతుం దని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలిపోయిన రెండు ఎకరాల వరి పంట

**- రెండు లక్షల ఆస్తి నష్టం.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన పంజాల శంకరయ్య కు చెందిన రెండు ఎకరాల వరి పంట శనివారం ప్రమాదవశాత్తు కాలిపోయింది. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు శంకరయ్య వాపోయారు. ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూటే అయి ఉంటుందని గ్రామస్తులు వాపోతున్నారు. వరి పంటతో పాటు విద్యుత్ మోటారు పైపులు ఈ ఘటనలో కాలిపోయాయి. ప్రభుత్వ స్పందించి ఆదుకోవాలని బాధితుడు శంకరయ్య పేర్కొంటున్నారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వే బ్రిడ్జిని తొలగించాలి

**- మంత్రికి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**

**సూర్య ముత్తారం**



ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వే బ్రిడ్జ్ ని తొలగించాలని మంత్రికి ఫిర్యాదు చేసిన ముత్తారం గ్రామస్తులు. ఓడేడు నుండి మంథని ప్రధాన రహదారిని అనుకోని ముత్తారంలో వే బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టారు. ప్రధాన రహదారిని ఆనుకొని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎదురుగా ట్రాన్స్ఫార్మర్, మద్యం దుకాణం, ముఖ్యంగా వే బ్రిడ్జ్ ఏర్పాటు చేసిన స్థలం పైనుండి 11 కె.వి విద్యుత్ వైర్లు ఉండడం. వీటిని అన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వారి నుంచి ఎటువంటి స్పందన లేదు. ఎలాంటి అనుమతి లేకుండా ప్రజలకు ప్రమాదకరంగా నిర్మిస్తున్న వే బ్రిడ్జ్ ను ఇక్కడ నుంచి పూర్తిగా తొలగించి ఈ ప్రదేశంలో ఏలాంటి అనుమతులు ఇవ్వకుండా ప్రజల సంక్షేమ దృష్ట్యా సంబంధిత అధికారులను ఆదేశించాలని ఫిర్యాదులో పేర్కొన్న గ్రామస్తులు.

## అలరించిన విద్యార్థుల నృత్యాలు

**-క్రీసెంట్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామ పరిధిలోని రెడ్డిపంక్షన్ హాల్లో శ్రీరాంపూర్, పెగడపల్లి లోని క్రి సెంట్ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ఆటపాటలు పలువురిని అలరించాయి. ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, క్రిసెంట్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ వాజహతుల్ల ఆయాజ్, సిఇఓ సయ్యద్ తాహిబిలాల్ హాజరై మాట్లాడుతూ చతు షష్టి కళలలో ఏదో ఒక కళ ప్రతి ఒక్కరిలో వుంటుందని దానిని వెతికి పట్టుకొనే ప్రయత్నం లో భాగమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు. సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రామాలు, ఏకపాత్రాభి , నయాలు ప్రదర్శించి చూపరులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ ఉపసర్పంచ్ సుదాటి కరుణాకర్ రావు, ప్రధానోపాధ్యా యులు సయ్యద్ నసీర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథనివాసి వెంకటేష్ కు గౌరవ డాక్టరేట్

**సూర్య మంథని**



మంథని పట్టణానికి చెందిన వేల్పుల వెంకటేష్ కు అరుదైన గౌరవం లభించింది. శనివారం యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్, నైజీరియా వారు గౌరవ డాక్టరేట్ ప్రధానంచేశారు.తమిళనాడు ఊటీ లోని గేమ్ పార్క్ గ్రాండ్ హెూటల్లో డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ గోపికృష్ణన్ పాల్గొన్నారు. సీనియర్ రేడియాలజిస్ట్, కల్పవృక్షం ట్రస్ట్ ఫౌండర్ భానుప్రియ ఘనంగా సత్కరించి డాక్టరేట్ పత్రాన్ని అందించారు. సామాజిక సేవ, భక్తి గీతాలు, సొంత రచనలతో పాటలు రాయడం, పాడడం తో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసినందుకు సంతోషంగా ఉందని వెంకటేష్ తెలిపారు. డాక్టరేట్ మరింత బాధ్యత పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఎస్ వి ఆర్ వెంకటేష్ కు డాక్టరేట్ రావడం పట్ల మంథని పట్టణానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి పని కల్పించాలి

**- డి ఆర్ డి ఓ రవీందర్**

**సూర్య -పెద్దపెల్లి రూరల్**



జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి హామీలో పని కల్పించాలని డిఆర్డిఓ రవీందర్ రాథోడ్ అన్నారు. మండలంలోని పెద్దకల్వల గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని అన్నారు. వేసవికాలం దృష్ట్యా పంచాయతీ నుండి మంచినీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు . ఆయన వెంట , ఏపీ ఓ రమేష్ బాబు, జె ఈ రాజయ్య, టి ఏ సురేష్, పంచాయతీ కార్యదర్శి రణధీర్ , ఫీల్డ్ అసిస్టెంట్ కళ తదితరులు ఉన్నారు.

పెద్దబొంకూర్ లో....

మండలం లోని పెద్దబొంకూర్ లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, నర్సరీ లను డిఆర్డీవో రవీందర్ పరిశీలించారు. అయన ఏపీవో రమేష్ బాబు ఏపీఎం సంపత్ కార్యదర్శి స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లీశ్వరి ఉన్నారు.

## కళాబృందంచే ఓటరు అవగాహన సదస్సు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని, సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ,కోండ్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, సలెంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, జిన్న రమ, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వదేశీ సైబర్ మోసగాళ్ళ గుట్టు రట్టు చేసిన సిరిసిల్ల పోలీస్

**సూర్య సిరిసిల్ల టౌన్**

కంబోడియా దేశంలో చైనీస్ సంబంధించిన కంపెనీలో సైబర్ మోసాలు చెపిస్తున్న ముఠాను సిరిసిల్ల పోలీసులు పట్టుకున్నారు.కంబోడియాలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఇండియ ఫోన్ నంబర్స్ కి కాల్ చేసి సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును రట్టు చేశారు. దేశవ్యాప్తంగా సుమారు 500 నుండి 600 మంది బాధితులు ఉన్న ఈ సైబర్ మోసాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు ఛేదించారు.ఈరోజు సిరిసిల్ల పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ వివరాల్ని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయానికి నాలుగు రోజుల క్రితం సిరిసిల్ల పట్టణం పెద్దూర్ గ్రామానికి చెందిన అతికం లక్ష్మీ అనే మహిళ వచ్చి నా కొడుకు అతికం శివ ప్రసాద్ జగిత్యాల జిల్లా కోడిమ్యాల గ్రామానికి చెందిన కంచర్ల సాయి ప్రసాద్ అనే ఏజెంట్ కి 1,40,000/- రూపాయలు ఇచ్చి కాంబోడియా దేశానికి వెళ్లడు అని చెప్పగా, శివ ప్రసాద్ మొబైల్ నెంబర్ తీసుకొని వాట్సప్ ద్వారా మాట్లాడగా



ఇక్కడ చైనీస్ కి చెందిన కంపెనీలో శివ ప్రసాద్ పాస్ పోర్ట్ తీసుకొని సైబర్ నేరాలు చేపిస్తున్నరని,నాలాగా ఇక్కడ భారతదేశం కి సంబంధించిన 500 నుంచి 600 మంది బాధితులు ఉన్నారని వీరందరితో కాల్ సెంటర్ లాగా ఏర్పాటు చేసి ఇండియన్ ఫోన్ నంబర్స్ ఇచ్చి లాటరీ ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్,టాస్క్ లు ఇచ్చి ఈ టాస్క్ లు చేస్తే అధిక మొత్తంలో డబ్బులు వస్తాయని సైబర్ మోసాలు చేయాయిస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి కంబోడియా లో ఉన్న ఇండియన్ ఏంబాసి అధికారులతో మాట్లాడి బాధితుని యెక్క డీటెయిల్స్ షేర్ చేయాగా అక్కడి లోకల్ పోలీస్ ల సహాయంతో శివ ప్రసాద్ ను కాపాడడం జరిగిందని,శివ ప్రసాద్ రెండు రోజుల లోపు ఇండియాకు చేరుకుంటారని, అదేవిధంగా అక్కడ ఉన్న బాధితులని కాపాడి ఇండియాకి పంపించడం జరుగుతుందని అన్నారు.జగిత్యాల జిల్లాకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్ పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారించగా 10,000 రూపాయలు కమిషన్ తీసుకొని లక్నో కి చెందిన సదాకత్ అనే వ్యక్తి కి పంపగా ప్రస్తుతం మాల్దీవ్స్ లో ఉంటున్నడని,అతను 10,000 రూపాయల కమిషన్ తీసుకొని పూణే లో ఉన్న అబిద్ ఆన్సరీ కి పంపగా వీరి వెనుక ఉన్న బీహార్ రాష్టానికి చెందిన ప్రస్తుతం దుబాయ్ లో ఉంటున్న షాదబ్ అనే వ్యక్తికి పంపగా షాదబ్ కంబోడియా దేశానికి పంపుతాడని వీరిలో జగిత్యాల జిల్లాకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్ ని,పూణే లో ఉన్న అబిద్ ఆన్సరీ ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, మిగతా ఇద్దరిని త్వరలో పట్టుకోవడం జరుగుతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్యోగ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెన్సీలను మాత్రమే ఆశ్రయించాలని ఎస్పీ కోరారు.ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ రఘుపతి,టాస్పోర్స్ సి.ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సంస్థ ద్వారా పేద కుటుంబానికి సాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం సిద్ధిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని బుర్రకాయల పల్లెలో పేద కుటుంబానికి చెందిన కందుల చంద్రయ్య ఇటీవల మృతి చెందగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25 కిలోల బియ్యం వారి కుటుంబానికి అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ జంగపల్లి లక్ష్మణ్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, సజ్జనపు చంద్రం, కామ సంతోష్, మాటేటి శ్రీనివాస్, వెంకటేష్, చుంచు శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వినోద్ కుమార్ నే గెలిపించండి

**సూర్య మల్యాల**



పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మల్యాల మండలం గుడిపేట గ్రామంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ ఇంటింటికి తిరుగుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవం అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలిపించాలని ఓటర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల పాటల సిడిని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీఅభ్యర్థి జీవన్ రెడ్డి

**సూర్య- కోరుట్ల**



వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెం టు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితాటిపర్తి జీవన్ రెడ్డి బాల్కొండ నియోజ కవర్గం మోర్తాడులో జరిగిన కార్యక్ర మంలో ఎన్నికల కోసంపాటల సిడిని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సి ందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మాట్లాడిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ రానున్నట్లు తెలిపారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న సీనియర్ నాయకుడు తాటిపర్తి జీవన్ రెడ్డికి నిజామాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలోని కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ నుండి అత్యధిక మెజారిటీ వస్తుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సిడిని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో రచయిత తేలుకంటి గంగాధర్ రచన గానం చేశారు. ఈ ఆవిష్కరణ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడుబుస రాజేష్, అజయ్, బద్దం గౌతంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సభాస్థలనీ పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య ఎండపల్లి**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే మూడున ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండల కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడంతో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ శనివారం సాయంత్రం సీఎం పాల్గొనే సభా స్థలిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సూచనలు చేశారు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నియోజకవర్గ వ్యాప్తంగా జన సమీకరణకు నాయకులు సమన్వయంతో పనిచేసి సభ ను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో ఇటీవల వివాహమైన నూతన వధువరులను కలసీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటీపర్తి శైలేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ధర్మపురి పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ కుమార్, నాయకులు సోమిశెట్టి రమేష్, గాజుల విజయ్, గెళ్ళు శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ గెల్లు శేఖర్ మ్యాకల సంతోష్ కుమార్, పూదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తురకల మద్దికుంటలో బీజేపీ ప్రచారం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని తురకల మద్దికుంట గ్రామంలో బిజెపి అభ్యర్థి గోమస శ్రీనివాస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి 10 సంవత్సరాల పాలనలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి, విజయాలను దేశీయ అంతర్జాతీయ పరంగా భారతదేశం సాధించిన అభివృద్ధిని వివరిం చారు. అలాగే పేద మద్యాతరగతి మహిళలకు విద్యార్థులకు అభ్యున్నతి కోసం మోడీ తీసుకువచ్చిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ 2024 లో జరుగుతున్న అటువంటి పార్లమెంటు ఎలక్షన్లో బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు ఓటు వేయాలని కోరారు. మళ్లీ మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, మండల బీజేవైఎం అధ్యక్షులు మామిడి ఉమేష్, కందుల రాజేందర్, బూతు అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, తనుకుట్ల స్వామి, వేల్పుల శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూలపల్లిలో వడ దెబ్బ నివారణ మందు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



లైన్స్ క్లబ్ ఆఫ్-కమాన్పూర్ మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు ఉచిత హోమియో మందు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జూలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణకు హోమియో మందు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ హోమియో మందును గోదావరిఖని లోని హోమియో డాక్టర్ రమేష్ బాబు సౌజన్యంతో అందించడం జరిగింది. వడ దెబ్బ తగలకుండా నివారణ లాగా ఇప్పుడు ఒకసారి వేసుకున్నట్లయితే నెల రోజుల వరకు రక్షింపబడతారు. వడదెబ్బ నివారణకు హోమియో మందు పంపిణీ చేసినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ పులి లక్ష్మణ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్- కమాన్పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి, కారోబార్ భూమయ్య పాల్గొన్నారు.

## కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా

**సూర్య కోనరావుపేట**



కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు. శనివారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా ఒక్క బావుసాయిపేట ఎంపీటీసీ తప్ప ఎంపీపీ తో సహా మిగతా సభ్యులందరూ గైర్హాజరయ్యారు. దీంతో సమావేశాన్ని ఎంపీడీవో శశికళ వాయిదా వేశారు.

## జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు,మైతాపూర్ మాజీ సర్పంచ్ ఎం డీ అజారొద్దిన్,భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేకర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే వివిధ పార్టీల నాయకులు మెరుగు శ్రీనివాస్, మర్రిపెల్లి ఖాసిం, అనంతుల సుమన్ లు పార్టీలో చేరగా కండువా కప్పి జీవన్ రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డీ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో సమష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్రావు, మహేందర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, దివాకర్ రెడ్డి వేముల మురళి,కటకం రాజేశం,నిమ్మల శేఖర్ రెడ్డి,భాషా,సాగర్, పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన మేడిపల్లి నేతలు

**- కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులు చిట్యాల సురేష్, కొప్పెర లింగారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆ పార్టీ నాయకులు ఈరోజు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, కరండ్ల మధుకర్ లతో కలిసి కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయానికి విచ్చేసిన ఆయా నేతలు బండి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ విధానాలతోపాటు బండి సంజయ్ చేసిన పోరాటాలకు ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు తెలిపారు. బీజేపీలో చేరిన వారిలో రాజు, మధు, ఎడ్ల సురేష్, రవి, రాజేశ్, మల్యాల శ్రీను, జి.శ్రీనివాస్, రాజేష్, పూదరి చిన్నయ్య, పి.వెంకట్, పి.చెన్నులు, శంకర్, పి.రాజేశ్, పి.రమేశ్, నక్కల నారాయణరెడ్డి, జనార్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులున్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే వారిపై చర్యలు

**- తాసిల్దార్ అనుపమ రావు**

**సూర్య శంకరపట్నం**

అక్రమంగా జెసిబి లతో మట్టి తరలించిన వ్యక్తిపై చట్టం ప్రకారం శనివారం చర్యలు, తీసుకున్న శంకరపట్నం మండల తాసిల్దార్ జోగినపల్లి అనుపమ రావు తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ భూమిలో అక్రమంగా జెసిబి తో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలించాడని 50,000 రూపాయల జరిమానా విధించినట్లు తాసిల్దార్ తెలిపారు, ఏలాంటి అనుమతులు లేకుండా చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ తెలిపారు.



# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 28 ఏప్రిల్ 2024




# వస్త్ర పరిశ్రమను ఆదుకునే విధంగా కొత్త పాలసీ తీసుకొస్తాం

**– గత ప్రభుత్వమే పద్మశాలీలను రాజకీయంగా వాడుకున్నారే తప్ప ఉపాధి కల్పించలేదు...**

**– ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

గత పది సంవత్సరాలలో ఎమ్మెల్యే,ఎంపీలు సిరిసిల్లలో పద్మశాలిలను రాజకీయంగా వాడుకున్నారే తప్ప,వారికి ఎలాంటి ఉపాధి చూపెట్టలేదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి అన్నారు. ఇటీవలే ఆత్మహత్యలకు పాల్పడ్డ నేత కార్మిక కుటుంబాలను ఈరోజు దీపాదాస్ మున్షి తో పాటు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రోహిత్ చౌదరి పరామర్శించారు. శుక్రవారం రోజున తంగళ్ళపల్లిలో అంకారపు మల్లేశం, సిరిసిల్లలో ఆడిచర్ల సాయి పవర్లూమ్ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడగా వారి కుటుంబాలను ఈరోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఎటువంటి హామీ ఇవ్వలేకపోతున్నామని ఎలక్షన్ ముగిశాక కార్మికుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మాట్లాడుతూ..26 వేల పవల్ లూమ్స్ ఉన్న కార్మికులకు గత



ప్రభుత్వాలు ఎలాంటి ఉపాధి చూపెట్టలేదన్నారు. పద్మశాలిలను రాజకీయంగా వాడుకున్నారే తప్ప వారికి చేసింది ఏం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 12 శాతం జీఎస్టీ వేసిందని,గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బిల్లులు చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుందని ఈలోగా కార్మికులు చనిపోవడం చాలా బాధాకరమన్నారు.ఎన్నికల కోడ్ ముగిశాక వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు కొత్త పాలసీ తీసుకొస్తామని,పాత పవర్లూమ్స్ తీసివేసి కొత్తవి ఏర్పాటు చేస్తామని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు శవరాజకీయాలు చేస్తున్నారని, నేత కార్మికులకు మనోధైర్యం కల్పించాలే తప్ప ఇలా చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కార్మికులను ఆదుకుంటామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికులపై శివరాజకీ యాలు మానుకోవాలని గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆత్మహత్యలు వద్దు బ్రతకడం ముద్దు అని చెప్పామని అన్నారు. రాజకీయాలు ఎప్పుడైనా చేసుకోవచ్చని కార్మికులకు మాత్రం ధైర్యంగా ఉండని ఒక భరోసా కల్పించాలని అన్నారు. జీవో నెంబర్ ఒకటి ద్వారా బట్టల ఆర్డర్ ఇస్తున్నామని గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఆర్డర్లు ఇస్తామని ఇక్కడి కార్మికులను ఆదుకునే బాధ్యత తమపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి,ఉప ముఖ్య మంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూ లంగా ఉన్నారని ఇక్కడ ఉత్పత్తిని పెంచి అధిక పని కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ నేత పరిశ్రమ వర్గాలకు హామీ ఇచ్చారు. నేత కార్మికుల కుటుంబాలను పరామర్శించిన వారిలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసన సభ్యులు మెడిపల్లి సత్యం, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, సంగీతం శ్రీనివాస్,నాగుల సత్యనారాయణ గౌడ్,దొమ్మాటి నరసయ్య,సూర దేవరాజు,కాముని వనిత తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జ్ కు జ్ఞాపిక అందజేత

**సూర్య తంగళ్లపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జీ శ్రీమతి దీపా దాస్ మున్షిని మర్యాదపూ ర్వకంగా కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్(చోటు)

## నల్లాల బావి దగ్గర అగ్నిప్రమాదం..

**- త్రుటిలో తప్పిన ప్రమాదం..**

**- స్థానికుల సాయంతో మంటలు ఆర్పినారు..**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో నల్లాల బావి దగ్గర అనుకోకుండా జరిగిన అగ్ని ప్రమాదం వల్ల ఖాళీ పోయిన స్టార్టర్, వైరులు ఘటన స్థలానికి చేరుకొని కరోబర్ బాబు పంపు ఆపరేటర్ లింగయ్యతో పరిశీలిం చిన పంచాయతీ కార్యదర్శి మల్లేష్ . గ్రామంలో మంచినీటి సరఫరా కోసం వినియోగిస్తున్న నల్ల బావి దగ్గర శనివారం అగ్నిప్రమాదం జరిగిందని అక్కడే చెను పనిలో నిమగ్నమైన రైతులు వెంటనే స్పందించి మంటలను అర్పేటయటం తో పెను ప్రమాదం తప్పినదని మోటార్ స్టాటరు వైరు, మోటర్ కాలిపోవడం జరిగింది . గ్రామ ప్రజలకు నీటి సరఫరా లో ఎలాంటి అవంతరాలు లేకుండా వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతామని తెలిపిన పంచాయితీ కార్యదర్శి మల్లేష్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల బాలయ్య బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి సిరిసిల్ల పర్యటనలో గాజుల బాలయ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పద్మశాలి సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత నివాసంలో జరిగిన కార్యక్రమంలో గాజుల బాలయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చోప్పదండి ప్రకాష్,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు గోలి వెంకటరమణ,మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తరుపున మంత్రికి ఆత్మీయ సన్మానం

**సూర్య వేములవాడ**



రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ అమాత్యులు పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వ%శీ%పల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావులు శనివారం వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్న దాన సత్యాన్ని సందర్శించిన సందర్భంగామున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ వారికి పట్టు శాలువాలు కప్పి ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సత్రం ట్రస్టులు కూరగాయల మల్లేశం, కొండా లక్ష్మణ్, కూరగాయల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనతా వస్త్ర పథకాన్ని ప్రవేశపెట్టాలి

**- సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వం జనతా వస్త్ర పథకాన్ని ప్రవేశపెట్టి ఉపాధి కల్పించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికుల కుటుంబ సభ్యులతో సిరిసిల్ల అంబెద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిరిసిల్లలో ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఈ మధ్యకాలంలో ఆత్మహత్యలు చేసుకుని చనిపోయి న 5 మంది నేత కార్మికుల కుటుంబాలతో ఈరో జు సిఐటియు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో ఆత్మహత్యల ను ఆపాలని,ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహ త్య చేసుకుని చనిపోయిన ఒక్కో కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని అదేవిధంగా నిరంతరం ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం జనతా వస్త్ర పథకాన్ని ప్రవేశపెట్టాలని, కార్మికులకు రావాల్సిన 10% యారన్ సబ్సిడీ 18 కోట్ల రూపాయలు వెంటనే అందించాలని సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్లలో గత నాలుగు నెలలుగా ఉపాధి లేక నూతనలు ఆర్థిక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఈ మధ్య కాలంలోనే ఐదుగురు నేతన్న లు ఆత్మహత్య చేసు కున్నారని అన్నారు. నేతన్నల దుస్థితికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గతంలో రాష్ట్రన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వాలు కార ణాలు అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కరించ డంలో కాలయాపన చేస్తుందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏమీ పట్టనట్లు వ్యవహరించకుండా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సమస్యలన్నీ పరిష్కరించి వెంటనే ఉపాధి కల్పించి సిరిసిల్లలో మరొక నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకోకుండా ఆత్మహత్యలను ఆపాలని ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఈ మధ్యకా లంలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన కార్మికుల కుటుంబాలు ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్,తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్,జిల్లా అధ్యక్షులు కోడం రమణ నాయకులు ఎలిగేటి రాజశేఖర్,అన్నల్దాస్ గణేష్, సూరం పద్మ,జవ్వాజి విమల, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## నేత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన సిఐటీయు నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి ఇందిరానగర్లో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన నేత కార్మికుడు అంకారపు మల్లే శం కుటుంబాన్ని కలిసి పరామర్శి ంచన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్.అప్పుడే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి దీప దాస్ మున్షి , మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఇతర నాయకులు నేత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించడానికి అక్కడికి వచ్చిన సందర్భంగా సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు ,ఉపాధి ఇతర సమస్యలపై వారితో మాట్లాడి



సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ నాయకులు ఎలిగేటి రాజశేఖర్, అన్నల్దాస్ గణేష్, సూరం పద్మ, జవ్వాజి విమల నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, కుడిక్యాల కనకయ్య, కూచన శంకర్, కంది మల్లేశం, సందుపట్ల పోచమల్లు, వెంకటేశం, రాజు, ప్రవీణ్, సంపత్, సతీష్, శంకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సమైక్య పాలన అంతమొందించేందుకు స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన భారత రాష్ట్ర సమితి పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో సిరిసిల్ల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. మరోవైపు తెలంగాణ భవనంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు.సాధించుకున్న తెలంగాణ పరాయి పాలు కాకుండా రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని అన్ని విధాల కాపాడుకునేందుకు భారత రాష్ట్ర సమితి పార్టీ ముందుండి పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,మున్సిపల్ చైర్మన్ జిందం కళ, మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేత కార్మిక కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి ఇందిరా నగర్ కు చెందిన నేత కార్మికుడు ఆంకారపు మల్లేశం ఇటీవల ఆత్మహత్య చేసు కోగా అతని కుటుంబాన్ని పరా మర్శించిన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇల్లంతకుంట ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి.ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ మాట్లాడుతూ నేత కార్మికులకు ప్రభుత్వ అండగా ఉంటుందని, ఇక్కడ ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం అని నేత కార్మికులు ఎవరు అధైర్యపడవద్దని,ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని, మీకు మంచి పథకాలు అందించి పని కల్పిస్తామని, నేత,పవర్లూమ్ కార్మికులకు మీకు అండగా మేమున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి జెడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జె ప్రవీణ్, వైద్య శివప్రసాద్, తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణరెడ్డి,కాంగ్రెస్ నాయకులు సుద్దాల శ్రీనివాస్ గౌడ్, మోర లక్ష్మీరాజం,కటకం రాజశేఖర్, లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,గడ్డం మధుకర్,చుక్క రాజశేఖర్,ఎగుర్ల ప్రశాంత్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్,పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



జిల్లాలో ప్రశాంతంగా హోమ్ ఓటింగ్,పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అను రాగ్ జయంతి అన్నారు. శనీవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో హోమ్ ఓటింగ్,పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. జిల్లాలో హోమ్ ఓటింగ్ ద్వారా 233 మంది వృద్దులు,51 మంది దివ్యాంగులు,పోస్టల్ బ్యాలెట్ ద్వారా 744 మంది ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని,వీరికి మే3వ తేదీ నుండి మే 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్,మే 3 నుండి 6 వ వరకు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.సిరిసిల్లలోనీ గీతా నగర్ ప్రభుత్వ జెడ్పీ హై స్కూల్,వేములవాడ లోని న్యూ లైబ్రరీ బిల్డింగ్ నందు పోస్టల్ బ్యాలెట్ బూత్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని,హోమ్ ఓటింగ్ లో గోప్యత ను పాటించాలని, నిర్ణీత నమూనా ఫారాలలో సమాచారాన్ని పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.గౌతమి, అర్.డి.ఓలు రమేష్,రాజేశ్వర్,డి డబ్ల్యు ఓ లక్ష్మి రాజం,సి.పి. ఓ.శ్రీనివాసా చారి,ప్రభుత్వ టీచర్లు, ఆదికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టానికి అధికారి తూట్లు

## - స. హ చట్టం బోర్డులోనే కనపడుతోంది నిర్లక్ష్యం

**సూర్య జూలపల్లి**

సమాచార హక్కు చట్టం-2005 అమలులో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరి ంచేదిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనిపిస్తున్న బోర్డుతోనే అర్థమ వుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుండి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే 'సమాచార హక్కు'. పాలనలో పారదర్శకతను పెంచి అవినీతిని అరికట్టేదే సమాచార హక్కు చట్టం. భారత ప్రభుత్వం అక్టోబర్ 12,2005 తేదీన సమాచార హక్కు చట్టాన్ని దేశం అంతటా అమలులోకి తెచ్చింది.దీనిని ఉపయో గించుకుని ప్రభుత్వ పనులకు సంబంధించిన సమా చారాన్ని పౌరులెవరైనా పొందవచ్చు. ఒకప్పుడు పార్లమె ంటు లేక విధానసభ, విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈ చట్టం ద్వారా ప్రజలందరికీ కలిగింది. పారదర్శకత, జవాబు దారీతనానికి దారి చూపిం చే ఈ చట్టం అమలు పరిచే అధికారుల వివరాలు అందరికీ తెలిసేలా ప్రభుత్వానికి చెందిన ప్రతి కార్యాలయంలో ఈ బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉంది. సమాచారం అందించే బాధ్యులైన సిబ్బంది వివరాలు బోర్డులపై ప్రతి కార్యాలయంలోనూ ప్రదర్శించా లనేది ప్రాథమిక నిబంధన. తద్వారా ఈ చట్టాన్ని అందరూ ఉపయోగి ంచుకునేలా చేయడం అసలు లక్ష్యం. ఇంత ప్రాధాన్యం కలిగిన సమాచార హక్కు చట్టం-2005 బోర్డు జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి గది ముందు భాగంలోని గోడపై పౌర సమాచార అధికారిగా గత కొన్ని సంవత్సరాల క్రితం కరీంనగర్ బదిలీ అయిన డాక్టర్ పురుషోత్తం ,సహాయ సమాచార అధికారిగా మంచిర్యాల్ బదిలీ అయిన సీనియర్ అసిస్టెంట్ బి.అనిల్ పేర్లు ఫోన్ నెంబర్లు మార్చకుండా సమాచార హక్కు చట్టం నేను అమలు చేయను,పౌరులకు సరియైన సమా చారం అందించను అనే సంకల్పంతో వైద్యాధికారి వ్యవహరిస్తున్న తీరుపట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల కోపం ప్రదర్శిస్తూ అవమాన పరిచేలా మాట్లాడుతు న్నారని రోగులు జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేసిన కూడా తీరు మార డం లేదని వాపోతు న్నారు. ఓ కాగితం మీద రాసిన కొన్ని సంవత్స రాల క్రితం బదిలీ అయిన పౌర సమాచార, సహాయ సమాచార అధికారుల పేర్లతో పాటు ప్రస్తుత అప్పిలేట్ అధికారి పేరు






కూడా బోర్డుపై స్పష్టంగా కనిపిం చడంలేదు. అదేవిధంగా ఈ బోర్డు మీద ప్రదర్శించిన తీరుగానే పౌరులు తమకు అవస రమైన సమాచారం కోసం దరఖాస్తు చేసినా ఏమాత్రం స్పందించకపోవడం మండల వైద్యాధి కారి ప్రత్యేకత. అప్పిలేట్ అధికారి అయిన జిల్లా వైద్యాధికారి కార్యా లయం నుండి ఓ పౌరునికి అవసరమైన సమాచారం ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినా కూడా సమాచారం అందించ కుండా తిరస్కరి ంచడం ఆయన జవాబు దారితనానికి ఈ బోర్డు దుస్థితి,కార్యాలయంలోని పరిస్థితులకు అద్దం పడుతోందనే విమర్శలు కూడా వినిపి స్తున్నాయి. సహ చట్టం సమాచార అధికారుల వివరాలు తెలిపే మరో కొత్త బోర్డు గోడకు ఉన్నా కూడా అందులో వివరాలు తెలుపక పోవడం కొసమెరుపు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ బోర్డును స్పష్టంగా అన్ని సక్రమ వివరాలతో ఏర్పాటు చేయాలని, దరఖాస్తు చేసి న వారికి తప్పక సమాచారం అందించాలని సమాచార హక్కు చట్టం-2005 కార్యకర్తలతో పాటు దరఖాస్తుదారులు కోరుతున్నారు.

# తెలంగాణ ప్రజల గొంతుక బిఆర్ఎస్ పార్టీ

## - పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ గడ్డమీద భూమి నీరు ఉన్నంతసేపు కెసిఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోరని, తెలంగాణ చరిత్రను ఎవరు తూడు పేయలేరని.. తెలంగాణ ప్రజల గొంతుక టిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శనివారం టిఆర్ఎస్ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా తీగలగుట్ట పల్లెలోని తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జెండాను ఆవిష్కరించారు..ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు 2001లో స్థాపించారని ..పార్టీ ఏర్పాటు చేసి 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని.. కెసిఆర్ పోరాట పటిమ ,పట్టుదలతో పార్టీ స్థాపించిన 13 సంవత్సరాల లోపు .. కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు.. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు.. బిఆర్ఎస్ పార్టీ రాజకీయ కోణంతోనూ పదవుల అపేక్షతోను ఆవిర్భవించిన పార్టీ కాదని వెల్లడించారు... తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీలో ఉండడం గర్వంగా ఉందని అన్నారు..తెలంగాణ గడ్డమీద భూమి నీరు ఉన్నంతసేపు కేసీఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోరని .. చరిత్రను ఎవరు తూడుపే యలేరని అన్నారు.. దేశమంతా పార్టీని విస్తరింప చేయాలని పవిత్ర లక్ష్యంతో టిఆర్ఎస్ ను - బిఆర్ఎస్ గా మార్చారని... దేశమంతా సాగునీరు వ్యవసాయం అభివృద్ధి చెందాలని కేసీఆర్ గారు ఈ నిర్ణయం తీసుకునా న్రని అన్నారు.. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలం గాణ ప్రజల ప్రయోజనాలు మనోభావాలు కాపా డదం కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నా రు.. తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం ఇలాగే కొనసా గాలని.. లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరా టం చేస్తామని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు మాదే అని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిం చుకుంటామని అన్నారు.. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని 2014, 2018, 2023 లో కూడా బి ఆర్ ఎస్ పార్టీ మూడో స్థానంలో ఉంటుందని గంగుల కమలాకర్ ఓడిపో తున్నారని విష ప్రచారం చేశారని.. చివరకు ప్రజలు అద్భుత ఫలితాన్ని



ఇచ్చారని అన్నారు.. ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4నెలల లోపే బిఆర్ఎస్ లేని లోటు కనబడుతుందని అన్నారు.. తెలంగాణ తెచ్చిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని 10 సంవత్సరాలు కాలంలో అద్భుత పరిపాలన అందించి.. దేశానికి ఆదర్శంగా నిల్చ మని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరి షత్ చైర్మన్ కనుమల్ల విజయ, నగర మేయర్ యాద గిరి సునీల్ రావు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశం కర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు జిల్లా అధ్య క్షుడు జివి రామకృష్ణారావు నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ కార్పొరేటర్లు కుర్ర తిరుపతి గంట కళ్యాణి -శ్రీనివాస్, పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి , గ్రంథాలయ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, షౌకత్ అలీ ఒడ్న ల రాజు, గంగాధర చందు, రాజు మోగులోజి వెంకట్ తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు చేపట్టిన అధికారులు

## "సూర్య కథకానికి స్పందన

**సూర్య రాయికల్**

ఈనెల 26న సూర్య దినపత్రికలో ప్రచురితమైన "కమ్ముకొస్తున్న కారు మబ్బులు" ఆందోళనలో అన్నదాతలు, హడావుడిగా కేంద్రాలు ప్రారంభిం చారు, కానీ కొనుగోలు చేపట్టడం లేదు". అనే శీర్షికన వార్త ప్రచురితమైంది.ఇట్టి కథనానికి స్పందించిన జిల్లా అధికారులు రాయికల్ మండలంలోని కొనుగోలు కేంద్రాల నిర్వాప ాకులకు వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో శు క్రవారం నుండి కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు చేపట్టారు. రాయికల్ మండలంలో సింగిల్ విండో పరిధిలోని రాయికల్, రామాజీ పేట, మూట పెల్లి, మైతపూర్, గ్రామాలతో పాటు ఐకెపి,ఇతర సింగిల్ విండో పరిధిలోని గ్రామాల కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం త్వరిత గతిన కొనుగోలు చేపట్టాలని ఆదేశించ దంతో, ధాన్యం కొనుగోలు వేగవంతం అయ్యాయి.అంతేకాకుండా తూకం చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా తరలిం చారు. కొనుగోలు చేపట్టని కేంద్రాల నిర్వాహ కులకు జిల్లా అధికారులు నోటీసులు అందజే శారు. ఈ సందర్భంగా రైతుల యొక్క అవస్థలను ప్రచు రితం చేసిన "సూర్య" దినపత్రికకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# మాటలకే పరిమితమైన కాంగ్రెస్

**- గ్యారెంటీ లేని 6 గ్యారెంటీలను నమ్మకండి. - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

**సూర్య జగిత్యాల**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకె పరిమితమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ఆరోపించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్, వెల్దుర్తి గ్రామాలలో స్థానిక గ్రామ స్తులు మహిళలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురా లు జగిత్యాల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ. శ్రావణి సమావేశమయ్యారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ 6 గ్యారెంటీల పేరుతో ప్రజలు మోసం చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమె త్తారు . రైతులకు బోనస్ ఎక్కడ పోయిందని వివాహానికి తులం బంగారం ఎక్కడుందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు గ్రహించాలని మోసం చేస్తున్న పార్టీని గెలిపించకుండా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ



నిజామాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నదన్నారు. అన్ని రంగాలలోనూ మహిళల సాధికారత కోసం మహిళలు స్వయంగా నిలదొక్కుకోవడం కోసం విశేషమైన కృషి చేస్తున్నది మహిళా స్వయం సహకార బృందాల సభ్యులకు ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి చిత్తశుద్ధితో కష్టపడుతున్నది కేంద్ర ప్రభుత్వం మన నిజాంబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా మహిళలకు గత ఐదేళ్లలో రూ.6,382 కోట్ల రుణాల పంపిణీ జరిగిందన్నారు. ప్రతి పేదింటి మహిళలకు సొంత ఇల్లు ఉండాలన్నది బీజేపీ ప్రభుత్వా లక్ష్యం ఆ లక్ష్యం కోసం ఇప్పటిదాకా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశ వ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల పేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి, అరిగేల శ్రీకాంత్, శెట్టి రవి,కుసరి మహేష్, బొక్కల కిషన్, సంతోష్,బోగ నరేష్,రాగి నరేష్, బొమ్మెన శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న వారికి రెండవ పిఆర్సి ప్రయోజనాలు వర్తింపజేయాలి

**- పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

గత మార్చి నెల నుండి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండవ పిఆర్సి ప్రయోజనాలను వర్తిం పజేయాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి కోరారు. శనివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కల్లపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు జాలి మహేందర్ రెడ్డి పదవి విరమణ అభినందన ,ంభలో జిల్లా అధ్యక్షులు యాల్ల అమర్నాథ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనంద్ రావుతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ జాలి మహేందర్ రెడ్డి పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులుగా ఎంతో సేవ చేశారని అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పిఆర్టియు టి ఎస్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి గా పిఆర్టియు బలోపేతానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ రెండవ పిఆర్సి ని జులై 1,2023 నుండి అమలు చేయాలని పి ఆర్ సి ద్వారా వచ్చే గ్రాటివిటీ పెంపు కమిటేషన్ మార్చి మాసం నుండి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని అదేవిధంగా గత పిఆర్సి లో నష్టపోయిన 2017 టిఆర్టి ఉపాధ్యాయులకు నాలుగు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు



రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, మండల బాధ్యులు బొమ్మ కంటి శ్రీనివాస్, దన్నపునేని విజయరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయని బండి సంజయ్ కి ఓటు ఎందుకు వేయాలి..?

**- రాజకీయాల్లోకి రాముడిని లాగడం సరికాదు - 30న సీఎం సభ సక్సెస్ చేయాలి - వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్ ఎంపీగా ఉండి ఐదు సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి చేయని ఎంపీ బండి సంజయ్ కుమార్ కు ప్రజలు ఓట్లు ఎందుకు వేయాలని..? దేవుడైన రాముడిని రాజకీయాల్లో కి లాగడం సరికాదని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నుండి ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా మంజూరు చేయించలేని ఎంపీ బండి సంజయ్ అని అన్నారు. బిజెపి అధ్యక్షుడు లేదా ప్రధాని మోడీ పేరు చెప్పుకోవాలి తప్ప రాముడి పేరు చెప్పడం, ఆయన పేరు మీదనే ఓట్లు అడగడం బిజెపి పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. నియోజకవర్గంలో అప్పటి ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన పనులే తప్ప బండి సంజయ్ హయాంలో జరిగిన పనులు ఏవి లేవని ఆయన అన్నారు. నిజంగా బండి సంజయ్ తాను చేసిన అభివృద్ధి మాత్రమే చెప్పి ఓట్లు అడగాలని, మత విద్వేషాలు పెంచరాదని అన్నారు. పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న సమయంలో పాస్ పోర్ట్ ఆఫీస్, ఆసుపత్రులు, రోడ్లు, ఎన్నో కార్యక్రమాలు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి చెప్పిన పనులు చేసే అలవాటు ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఐదు హామీలను నెరవేర్చిందని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆగస్టు 15 లోగా 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, బిజెపికి మాత్రమే పోటీ అని, టిఆర్ఎస్ మూడో స్థానమేనని అన్నారు. ఆ పార్టీకి ఓటు వేసిన వారు ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై వ్యక్తిగత దూషణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని, రాజేందర్ రావును ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వం పడిపోగానే ఆగం ఆగం అవుతున్నాడని ఆయన అన్నారు. తన స్థాయిని మించిన విమర్శలు, వ్యక్తిగత దూషణలు వద్దని ఆయన అన్నారు. కౌశిక్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. చేనేత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కట్టిస్తుందని, పేద ప్రజల పక్షాన ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.



**30న సీఎం రేవంత్ రెడ్డి సభ....**

ఈనెల 30వ తేదీ మంగళవారం రోజున జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూరు నియోజకవర్గం నుండి సుమారు 80 వేలమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరవుతారని అన్నారు. సభ ఏర్పాట్లను పరిశీలించి వచ్చామని, భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మి రెడ్డి, సొల్లు బాబు, ఎక్కటి సంజీవరెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, వడ్లూరు విజయ్ కుమార్, తాళ్లపల్లి రమేష్, ఐలయ్య, బాలసాని రమేష్, సదానందం, రవీందర్, ఆలేటి సుశీల, కొల్లూరి కిరణ్ కుమార్, కిరణ్ రెడ్డి, యేముల పుష్పలత, మల్లీశ్వరి, గూడూరు స్వామి రెడ్డి, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీరప్ప కళ్యాణం

**- కురుమల ఇంటింటి నుండి బోనాలు**



**సూర్య రుద్రంగి**

గొల్లకురుమల ఆరాధ్య పండుగైన బీరప్ప వేడుకల్లో భాగంగా శనివారం రుద్రంగి మండలం మానాల గ్రామంంలో బీరప్ప కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు వీరగాంధర్వుల డోలు, తాళాలు నపిరే పలుకుల నడుమ మధ్య గొల్ల కురుమల ఇంటింటి నుండి బోనాలను ఎదురుకోగా మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామంలోని ప్రధానకూడళ్ల నుండి బీరప్ప దేవాలయం వరకు వెళ్లి బీరప్పకు బోనాలతో నైవేద్యం సమర్పించారు. బీరప్ప కళాబృందం ఒంటినిండా బండారుతో వేశాధారణతో గ్రామంలోని ప్రధానకూడళ్లలో వారు చేసిన విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరో మూడు రోజులపాటు బీరప్ప ఉత్సవాలు జరుగుతాయని గొల్లకురమ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, వీడీసీ చైర్మన్ రవీందర్, నాయకులు దేగావత్ తిరుపతి, భాధనవేణి రాజారాం, జక్కు మోహన్, నాయిని రాజేశం, జూల భూమయ్య, సుంధర్, లక్కాకుల రమేష్, శ్రీనివాస్ తో పాటు గొల్లకురుమల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంకష్టహర చతుర్థి రోజున భక్తులచే ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

**సూర్య మంథని**



సంకష్ట చతుర్థి శనివారం రోజున మంథని పట్టణంలోని గణపతి దేవాలయంలో గణ నాథుని భక్తులు ఘనంగా పూజించారు. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేస్తే అన్ని సంకటాలు తొలగిపో తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని శనివారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 9 గంటల 58 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. ఈ రోజున ఉపవాసదీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదురయ్యే విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణపతి దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి, అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం, అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో చెప్పబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. మహాగణపతి దేవాలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# సింగరేణి లో సమ్మర్ కోచింగ్ క్యాంపులకు రూ. 9.83 లక్షల నిధులు

**-25 రోజులు కోచింగ్ క్యాంప్ లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో సమ్మర్ కోచింగ్ క్యాంపుల నిర్వహణకు రూ. 9.83 లక్షల నిధులు కేటాయిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. 2024 -2025 వ సంవత్సరం కు గాను 11 ఏరియాలలో డబ్ల్యూ.పీ.ఎస్ జి.ఎం ఆధ్వర్యంలో మే-20 వ తేదీ వరకు (25 రోజులు) ఈ క్యాంప్ లు నిర్వహించాలి. ఉద్యోగుల పిల్లలను (18 సంవత్సరాల వయస్సు లోపు) వారికి మాత్రమే ఈ క్యాంపులోకి అవకాశం ఉంటుంది. ఫూట్ బాల్ క్యాంపులు కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, ఆర్జీ 1,2,3, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి లో లో రెండు క్యాంపులు ఏర్పాటు చేస్తారు. వాలీబాల్ క్యాంప్ లు కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఆర్జీ 1,2,3, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రిలో, అథ్లెటిక్స్ క్యాంప్ లు కార్పొరేట్, మందమర్రి, ఆర్జీ-1,2, మందమర్రి, (అర్కేపి), శ్రీరాంపూర్, మణుగూరు, భూపాలపల్లి లో , బాక్సింగ్ క్యాంప్ లు కార్పొరేట్, ఆర్జీ -1, 2, మందమర్రి, శ్రీరాంపూర్, ఉష్ క్యాంప్ కార్పొరేట్, ఆర్చరీ క్యాంప్ ఆర్జీ -1 ,3 లో, హ్యాండ్ బాల్ క్యాంప్ భూపాలపల్లి లో డ్రాయింగ్ క్యాంప్ కార్పొరేట్ లో, కరాటే క్యాంప్ ఆర్జీ -1, మణుగూరు లో, కిక్ బాక్సింగ్ క్యాంపు కొత్తగూడెం, హాకీ క్యాంప్ శ్రీరాంపూర్, ఆర్జీ -3 లో నిర్వహిస్తారు.

